
తేజారాణి
తిరునగరి
నార్త్ అవెన్యూ

## దీ బిగినింగ్

**శూన్యం** నుంచి విసిరివేయబడ్డ చీకటి గ్రహశకలం ముక్కలై ఆ ప్రాంతంలో వెదజలినట్టు వున్న దట్టమైన అడవిప్రాంతం ఆ అడవి మధ్యలో చేతబడి చేసినట్టున్న పాడుబడిన అవెన్యూ

స్వాతంత్ర్యానికి ముందే బ్రిటిషువాడు ముచ్చటపడి నిర్మించుకున్న పురాతనకట్టడం.
చరిత్రలో మరుగున పడిన నెత్తుటి చారలు నార్త్ అవెన్యూ లో సమాధి చేయబడ్డాయన్న వదంతి నార్త్ అవెన్యూ ని నిషిద్ధ ప్రాంతంగా మార్చింది.
**ఎన్నో కథలు**
మరెన్నో నెత్తుటిచారికలు
ఇంకెన్నో నిగూఢరహస్యాలను తనలో దాచుకున్న నార్త్ అవెన్యూ కోరలుచాచి ఆహ్వానిస్తున్నట్టు వుంది.
నార్త్ అవెన్యూ పరిసర ప్రాంతాన్ని చాలా మేరకు కవర్ చేసి చుట్టూ ఇనుపకంచె వేసి..
"***నిషిద్ధప్రాంతం...***"అని రాసివున్న పాడుబడిన నలుపురంగు చెక్కబోర్డు

మృత్యువులా కనిపిస్తుంది.

ఆ దారి నుంచి సిటీకి వెళ్లే మార్గం ఎప్పుడో మూసివేశారు.

*అప్పుడప్పుడు దోపిడీదొంగలు,సంఘవిద్రోహకశక్తులు ,నార్త్ అవెన్యూ గురించి పరిశోధన చేయాలనుకునే వారు...అటువైపు వస్తారు.*

అటుగా వచ్చినవారు ప్రాణాలతో తిరిగిపోలేదని జరిగిన సంఘటనలు చెబుతున్నాయి.

పోలీసులు పెట్రోలింగ్ చేయాలన్నా భయపడే ప్రాంతమే నార్త్ అవెన్యూ

నార్త్ అవెన్యూ కు సంబంధించిన కేసులు చాలా పెండింగ్ లో వున్నాయి.

**ఆ కేసును పరిశోధించడానికి వెళ్లిన పోలీస్ అధికారులు రకరకాల కారణాలతో మరణించడం మిస్టరీగా మారింది.**

రైల్వే స్టేషన్ లో దిగిన ఆ నలుగురు కుర్రాళ్ళు, ఒకమ్మాయి టాక్సీ స్టాండ్ దగ్గరికి వచ్చారు.అప్పటికే టాక్సీలు చుట్టుముట్టాయి.

ఏ టాక్సీలో వెళ్లాలో తెలియక సతమతమవుతూ ఉంటే..."నార్త్ అవెన్యూ"కు వెళ్ళాలి.చెప్పాడు ఆ కుర్రాళ్లలో ఒకడు.

*అప్పటివరకు గుమిగూడిన టాక్సీలు అక్కడి నుంచి మాయమయ్యాయి.*

"నార్త్ అవెన్యూ'అన్న మాట విని అక్కడే చిరిగిన దుప్పటి కప్పుకుని ముసుగుతన్ని పడుకున్న డెబ్బయేళ్ల వృద్ధుడు ఉలిక్కిపడి దుప్పటి తొలిగించి వారివైపు చూసాడు.

## 2

భయం గుప్పిట తెరుచుకుంటుంది.చీకటితొలిగి వెలుగు అప్పుడప్పుడే భయంభయంగా పర్చుకుంటుంది.ఒక్కసారిగా నార్త్

అవెన్యూ ప్రాంతంలో కలకలం ప్రారంభమైంది.చాలారోజులతర్వాత మళ్ళీ పోలీస్ వెహికల్స్ శబ్దాలు వినిపిస్తున్నాయి.దుమ్ముపట్టివున్న ఆ రోడ్లు మీద దుమ్మురేపుకుంటూ వెళ్తున్నాయి

క్లూస్ టీం,అంబులెన్స్ పోలీస్ వెహికల్స్...

ఓబీ వ్యాన్స్ ముందే అక్కడికి చేరుకున్నాయి.ఇలాంటివార్తలను వార్చివడ్డించి రేటింగ్ పెంచుకునే అవకాశాన్ని అవెలా వదులుకుంటాయి.యాంకర్స్ రెడీగా వున్నారు...హెడ్ లైన్స్ కు మసాలా దట్టించడానికి.ప్రింట్ మీడియా వెబ్ మీడియా కాచుక్కూచుంది.

ఈ వార్త అప్పటికే జనంకు బ్రేకింగ్ న్యూస్ గా చేరడంతో అక్కడికి చేరుకుంది.

హరికథను వచ్చే జనం కన్నా ఈ హత్యోదంతం చూడ్డానికి వచ్చిన జనం కొన్నిరెట్లు ఎక్కువగా వున్నారు.

## క్రైమ్ సీన్

నార్త్ అవెన్యూ ప్రాంతం

*చుట్టూ ఇనుప కంచె.దాదాపు తుప్పుపట్టుకుపోయిన ఇనుపకంచె .*

ఇనుపకంచెకు మధ్యలో ఇనుపతీగలతో అల్లబడినట్టు వున్న

పురాతనకాలపునాటి తుప్పుపట్టిన ఇనుపతలుపు,దానికి

పాతకాలంనాటి తాళపుకప్ప.

ఇనుపుకంచె రక్తంతో తడిసిపోయింది.తాళపుకప్ప మీద

రక్తపుమరకలతో చేతిగుర్తులు.

అక్కడ చెల్లాచెదురుగా వున్నా నాలుగు మృతదేహాలు.

అందులో ఇద్దరి మృతదేహాలు గుర్తుపట్టడానికి వీల్లేకుండా

వున్నాయి.పెద్దబండరాయి తో తలమీద బాదినట్టు వున్నాయి.

క్లూస్ టీమ్ తనపని తానూ చేసుకుపోతుంది.ఫింగర్ ప్రింట్స్ ఎక్స్పర్ట్స్

తమ పనిలో బిజీగా వున్నారు.ఎక్కడెక్కడ ఫింగర్ ప్రింట్స్ పడ్డాయో

చెక్ చేస్తున్నారు.వాటిని కలెక్ట్ చేస్తున్నారు.

డీసీపీ చతుర్వేది సంఘటనాస్థలానికి చేరుకున్నాడు.సిఐ ఎస్సై స్టిఫ్

గా నిలబడి సెల్యూట్ చేసారు.

"డెడ్ బాడీస్ కు సంబంధించిన ఇన్ఫర్మేషన్ ఏమైనా తెలిసిందా?

డీసీపీ చతుర్వేది అడిగాడు.

"నాలుగు డెడ్ బాడీస్ దొరికాయి సర్ ..నాలుగు ముప్పయేళ్ల లోపు

వున్న యువకులవే సర్...ఐదు ట్రైన్ టికెట్స్ దొరికాయి సర్..దీన్ని

బట్టి వీళ్ళతో మరొకరు కూడా ఉండాలి సర్?వీళ్ళతో పాటు ఒక

*మహిళ కూడా ఉండాలి.వీళ్ళు ఢిల్లీ నుంచి వచ్చినట్టు టికెట్స్ ను బట్టి తెలుస్తుంది సర్.."*

"మరి ఆ లేడీ డెడ్ బాడీ ఉందా? డీసీపీ అడిగాడు.

"లేదు సర్...చుట్టుపక్కల అంతా గాలించాం.ఎక్కడ ఐదో వ్యక్తి ఉన్నట్టు ఆధారాల్లేవ్ సర్?సిఐ వినయంగా చెప్పాడు..

అప్పటికే మీడియా డీసీపీని చుట్టుముట్టింది.

"చాలారోజుల తర్వాత నార్త్ అవెన్యూలో కలకలం మొదలైంది.ఇప్పటివరకూ మీ పోలీస్ లు ఏమీ చేయలేకపోతున్నారు..దీనికి మీ వివరణ ఏమిటి?ఓ టీవీ ఛానెల్ విలేకరి అడిగాడు.

"ఇంతకూ చనిపోయినవారి గురించి ఏమైనా తెలిసిందా ?మరో విలేకరి ప్రశ్న.

కెమెరా లెన్స్ డెడ్ బాడీ ల మీద ఫ్లాష్ ను ఫ్లాష్ చేస్తూనే వున్నాయి.

"పోస్ట్ మార్టం అయ్యాక పూర్తివివరాలు తెలుస్తాయి.కేసు ఇప్పుడే ఓపెన్ అవుతుంది కదా...ముందు మా పని మమ్మల్ని చేసుకోనివ్వండి?అంటూ ముందుకు కదిలాడు.మీడియా డీసీపీని వదిలిపెట్టడం లేదు.

*ఒక్క మీడియాకు సంబంధించిన ప్రతినిధి తప్ప.*

అవాస్తవాలను ,సంచలనాలను ఫ్లాష్ చేసి ప్రజలను కన్ఫ్యూజ్ చేసి వాళ్ళను పక్కదోవ పట్టించడం ఇష్టం లేని మీడియా అది.
ప్రతీచోటా మంచిచెడులకు ఉంటాయి.మీడియాలో కూడా అందుకు మినహాయింపు కాదు.
నాలుగుమృతదేహాలను అంబులెన్స్ లోకి తరలిస్తున్నారు.
నిశ్శబ్దంగా మెల్లిగా ఆ జనంలో వున్న డెబ్బైయేళ్ల వృద్ధుడు అక్కడి నుంచి తప్పుకున్నాడు.
రైల్వే స్టేషన్ లో దిగిన ఆ అయిదుగురు వ్యక్తులను చూసిన వృద్ధుడే అతను

## 3

ఆకాశాన్ని దట్టమైన మేఘాలు చుట్టేసాయి.మృత్యువు అదే తన నివాసం అన్నట్టు నార్త్ అవెన్యూ దగ్గర కాచుక్కూచున్నట్టు వుంది.ఇరవైనాలుగు  గంటల క్రితం జరిగిన బీభత్స మృత్యుక్రీడకు అక్కడ ఆనవాలు అన్నట్టు క్రైమ్ సీన్ కనిపిస్తోంది.డెడ్ బాడీస్ వున్నచోట మార్క్ చేసి వున్న దృశ్యాలు...ఎండిపోయిన రక్తపుచారికల గుర్తులు నార్త్ అవెన్యూ లోని మిస్టరీకి సాక్ష్యాలుగా మిగిలివున్నాయి.ఇన్ని జరిగినా నార్త్ అవెన్యూ మాత్రం అలానే వుంది.పాడుబడ్డ నార్త్ అవెన్యూ లో పాతిపెట్టబడిన రహస్యాలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/North+Avenue**

* * *